మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 పేజీలు 8

పార్లమెంట్ ఎన్నికలకు

# సర్వం సిద్ధం

- మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్
- మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా వచ్చే నేల 13వ తేదీన పోలింగ్ అదేవిధంగా జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని ఈ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాము అని జిల్లా కలెక్టర్ రవి నాయక్ తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెట్లలో మొత్తం 1916 పోలింగ్ స్టేషన్లు, 21 ఆక్సీలరి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. 832080 మంది పురుషులు, 848293 మంది స్త్రీలు, మరో 79 మంది ఇతరులతో కలిపి మొత్తం 16 లక్షల 80 వేల 417 మంది ఓటర్లు ఉన్నారు అని తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెట్లకు సంబంధించి అక్కడే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశాము అని తెలిపారు. అదే విధంగా మక్తల్, నారాయణపేటకు సంబంధించి పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ 4న కౌంటింగ్ మాత్రం మహబూబ్ నగర్‌లోని పాలమూరు యూనివర్సిటిలో నిర్వహించడం జరుగతుంది. గురువారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియా ప్రతినిధులతో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరించారు. నేడు గురువారం ఏప్రిల్ 18 వ తేదీ నుండి ఏప్రిల్ 25 వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. తేదీ 21న ప్రభుత్వ సెలవు సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29 వ తేదీ చివరి తేదీ అని, వచ్చే మే నెల 13వ తేదీ పోలింగ్, జూన్ 4 వ తేదిన కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల వరకు గరిష్టంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చని, పోటీ చేసే అభ్యర్థులు ఫామ్ 26లో అన్ని వివరాలను పూరించి నామినేషన్ దాఖలు చేయాలని, ఫామ్- 26 ద్వారా

మిగతా 2లో

# అట్టహాసంగా నామినేషన్

- భారీ జనసందోహం మధ్య బిజెపి అభ్యర్థి డికె అరుణ నామినేషన్
- మోటర్‌సైకిల్ భారీ ర్యాలీ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ బిజెపి లోక్‌సభ అభ్యర్థి డికె అరుణ గురువారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసింది. భారీ జనసందోహం మధ్య ఆమె తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేసింది. డికె అరుణ నామినేషన్ వేస్తున్న సందర్భంగా వివిధ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలిరాగా ఇక్కడ నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీ ఆకట్టుకుంది. పంజాబి డోల్ వాయిద్యకారుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మొదట డికె అరుణ ఇంటి వద్ద గోమాత పూజ చేసి కాటన్‌మిల్ వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాటన్‌మిల్ దేవాయలం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీగా బైక్ ర్యాలి నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు డా॥ లక్ష్మణ్ ఎమ్మెల్సీ రవీందర్‌రెడ్డితో కలిసి డికె అరుణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం అన్నపూర్ణ గార్డెన్స్ నుండి క్లాక్‌టవర్ వరకు భారీ ర్యాలి నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలి వచ్చిన బిజెపి సైనికులు కాషాయ జెండాలు, తలపాగాలు ధరించి ప్రత్యేకంగా ఆకట్టుకున్నారు.



మిగతా 2లో

# ఎమ్మెల్యేపై డీజిల్, పెట్రోల్‌తో దాడికి యత్నం

- పార్టీలో చేరికల, చర్చల పేరిట ఎమ్మెల్యే దగ్గరకు వచ్చిన చిన్నారెడ్డి వర్గీయులు
- వెంట తెచ్చుకున్న పెట్రోల్, డిజీల్‌తో దాడికి ప్రయత్నం
- అడ్డుకున్న ఎమ్మెల్యే గన్ మేన్లు, కార్యకర్తలు
- తృటిలో తప్పిన పెను ప్రమాదం





**వనపర్తి, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో చేరికల, చర్చల పేరిట ఎమ్మెల్యే దగ్గర కు వచ్చిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి వర్గయులు ఎమ్మెల్యే మేఘూరెడ్డి పై పెట్రోల్, డిజీల్ పోసి దాడి చేసే యత్నం చేశారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. గురువారం ఉదయం చిన్నారెడ్డి వర్గయులు తిరుమల అపార్ట్ మెంట్ లో ఉన్న ఎమ్మెల్యే మేఘూరెడ్డి దగ్గర కు చేరికల చర్చ నిమిత్తం వెళ్ళారు చిన్నారెడ్డి అనుచర వర్గీయుడు తాడిపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గణేష్ గౌడు మరి కొందరు. ఎమ్మెల్యే తో పార్టీలో చేరికల పట్ల చర్చ లేవనెత్తారు. తాడిపర్తికి చెందిన బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకోవద్దని గణేష్ గౌడు ఎమ్మెల్యే దృష్టి కి తెచ్చారు. అందుకు ఎమ్మెల్యే మేఘూరెడ్డి సమాదానం ఇస్తూ తాను ఎప్పుడు చేరికలను ప్రోత్సహించా లేదన్నారు, ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత పట్టణంలో ని రాజీవ్ చౌరస్తా లో జరిగిన విజయోత్సవ ర్యాలీ లో కొత్తగా ఎవరిని పార్టీ లో చేర్చుకోనని ప్రకటించిన్నట్లు ఆయన వారికి గుర్తు చేశారు. అయితే, వనపర్తి నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ ల నాయకులను కాంగ్రెస్ పార్టీ లో చేర్చుకోవడానికి తెరలేపింది చిన్నారెడ్డి కాదా .! ఆయనను మీరెందకు ప్రశ్నించడం లేదని ఎమ్మెల్యే వారిని అడిగారు. వారు సరైనా సమాదానం చెప్పకుండా దాట వేస్తూ సమస్య ను మరింతా జఠిలం చేసే ప్రయత్నం చేశారు. అయిన ఎమ్మెల్యే సామరాస్యంగా మాట్లా డుకుందామని ఎంత నచ్చ చెప్పిన వారు వినలేదు. కనీసం ఎమ్మెల్యే మాటను చెవున పేట్టలేదు. చిన్నారెడ్డి వర్గయులు ఆవేశంతో అందురు ఒక్క సారిగా లేచి ఘర్షణ వాతావరణాన్ని సృష్టించారు.

● వెంటనే పథకం ప్రకారం వారి వెంట తెచ్చుకున్న డిజీల్, పెట్రోల్ ను ఒంటిపై పోసుకుని, పక్కన్నే ఉన్న ఎమ్మెల్యే దుస్తులపై పోయడంతో పెట్రోల్, డిజీల్‌తో తడిసి పోయాయి. అక్కడే ఎమ్మెల్యే గన్ మేన్లు వెంటనే అప్రమతమై గణేష్ గౌడును అయన అనుచరులను పక్కకు తీసుకపోయారు. ఆ పరిస్థితిలో ఎవరైనా నిప్పు రాజేసింటే జరగరాని నష్టం జరిగేదని అక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసు లకు సమాఛారం ఇవ్వడంతో రూరల్ ఎస్ఐ జలందర్ రెడ్డి తన సిబ్బంది తో తిరుమల అపార్ట్ మెంట్‌కు చేరుకున్నారు. చర్చల పేరిట అఘాత్యానికి పాల్పడ్డా గణేష్ గౌడు, మరి కొందరి ని పోలీసు లు అదపు లోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. జరిగిన సంఘటనను పోలీసులు ఎమ్మెల్యే మేఘూరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఎమ్మెల్యే మేఘూరెడ్డి దగ్గరకు రాక ముందే చిన్నారెడ్డితో చర్చలు జరిపి ఎమ్మెల్యే దగ్గరకు వచ్చిన్నట్లు విశ్వాసనీయ

మిగతా 2లో

# ప్రతి ఇంటికి త్రాగు నీరు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి ఇంటికి త్రాగు నీరు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం అలంపూర్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 1,7,9లలో విస్తృతంగా పర్యటించి ఎక్కడ ఉన్న తాగునీటి సమస్యలను తెలుసుకుకొని, తుంగభద్ర నదిలో నిల్వ ఉన్న నీటి నిల్వలను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే రెండు నెలల పాటు తాగునీటి సరఫరా అంశం కీలకమైనదని, అధికారులు దీనిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని సంబంధిత అధికారులకు హెచ్చరించారు. నీటి సమస్యలు ఉన్న వార్డులలో స్థానికంగా ఉన్న నీటి వనరులను ఉపయోగించుకునేందుకు చేతి పంపులు, బోరు మోటర్లతో పాటు పైపు లీకేజీల మరమ్మత్తు పనులను చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. లీకేజీల వల్ల త్రాగునీరు కలుషితమవుతున్న పైపులైన్లను వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. తుంగభద్ర నదిలో నిలువగా ఉన్న నీటిని పంపింగ్ చేసి, గృహ ఉపయోగాల కొరకు వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టే పనులకు 5 లక్షల నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలం పూర్తయ్యే వరకు ప్రతిరోజు రెండు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా

మిగతా 2లో

## సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అఫిడవిట్ దాఖలు చేయాలని, అఫిడవిట్లో విద్యార్హతలు, కేసులు, క్రిమినల్ యాంటిసిడెంట్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. నామినేషన్‌తో పాటు పోటీ చేసే అభ్యర్థి 25 సంవత్సరాలు వయసు కలిగి ఉండి, భారతీయుడై ఉండాలని, ఏదైనా నియోజకవర్గము నుండి ఓటరుగా నమోదయి ఉండాలని, గుర్తించిన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఒకరు ప్రతిపాదిస్తే సరిపోతుందని, గుర్తింపు పొందని రాజకీయ పార్టీ, అలాగే స్వతంత్ర అభ్యర్థులను మాత్రం పదిమంది ప్రతిపాదించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల ఖర్చు నిర్వహణ కోసం ఏదేని జాతీయ బ్యాంకులో బ్యాంకు ఖాతా తెరవాలని, నామినేషన్ వేసే ముందు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో %యూు, యూ, ఎుు, ఖీు% 56 టీములు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన కాకుండా పర్యవేక్షిస్తున్నాయని, మొత్తం 213 సెక్టోర్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, తెలిపారు పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు కల్పించడం జరుగుతుందని, ర్యాంప్, త్రాగునీరు, ఫర్నీచర్, లైటింగ్, విద్యుత్ ఏర్పాట్లు, టాయ్లెట్స్, నీడ తదితర వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా %వీజవీజ% కమిటీ ద్వారా ముందస్తు మీడియా అనుమతులు పొందాలని తెలిపారు. అభ్యర్థుల వ్యయం నమోదు కు వ్యయ పర్యవేక్షణ కమిటీ, ఏ.ఈ. ఓ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 85 సంవత్సరంలు పై బడిన వృద్దులు, దివ్యాంగ ఓటర్లకు హెూం ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చెయిర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సాక్ష్యంఆప్‌ద్వారా నమోదు చేసుకుంటే వీల్ చైర్, సహాయకులు, ఇంటి నుండి పోలింగ్ కేంద్రం కు వాహనం ఏర్పాటు చేయ డం జరుగుతుందని అన్నారు. ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా స్వాధీనం చేసుకు న్న సీజర్ ఆభరణాలు, నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉంచడం జరుగుతుందని, ఎన్నికలకు సంబంధం లేని వాటిని గ్రీవెన్స్ కమిటీ ద్వారా తిరిగి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సువిధ ద్వారా అన్లైన్ అనుమతులు పొందా లని, ఆఫ్ లైన్ అనుమతులు అయితే సహాయ రిటర్నింగ్ అధికారి కార్యాలయాల లో సంతకంతో దరఖాస్తులు ఇవ్వాలని, ప్రతిది ఎన్‌కోర్‌లో నమోదు అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన 340 వాహనాలకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై ఎవరైనా సి -విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని, ముఖ్యంగా యువత తమ ఆండ్రా యిడ్ ఫోనులలో యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఫిర్యాదులు చేయవచ్చునని, పారద ర్శకమైన ఎన్నికల నిర్వహణలో సి -విజిల్ విధానాన్ని అందరూ తమ బాధ్యతగా భావించాలని కోరారు. ఒక అసెంబ్లీ సెగ్మెంటుకు 5 చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎస్.పి.హర్షవర్ధన్ మాట్లాడుతూ శాంతియుతంగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు, డబ్బు, మద్యం, ఇతర ఉచితాలు పంపిణీ పై గట్టి నిఘా ఉంచినట్లు తెలిపారు. బస్ స్టాండ్,రైల్వే స్టేషన్‌లలో ఆకస్మిక తనిఖీ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మీడియ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవిన్యూ అదనపు కలెక్టరు మోహన్ రావు, పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం డికె అరుణ మాట్లాడుతూ ఈ రోజు ఎవ్వరిని అడిగినా ఒక్కటే మాటా ఈ ఓటు మోడీకే అంటున్నారు. దేశం కోసం జరిగే ఎన్నికల్లో మోడీ గెలువాలి అన్నారు. కాంగ్రెస్ బిఆర్‌యస్ పాలనతో పాలమూరు ప్రజలు ఇప్పటికి విసిగిపోయారు. ఈ ప్రాంతానికి వారు చేసింది ఏమి లేదు. కృష్ణ, వికారాబాద్ రైల్వే వచ్చిందంటే అది మోడీ పుణ్యమే. అరుణమ్మ జిల్లా అభివృద్ధికోసం ఎంతో చేసింది. ఇది ప్రతిపక్షాలకు మింగుడు పడడటం లేదు. ఈసారి అరుణమ్మ గెలుస్తే అరుణ హామి మోడీ గ్యారెంటీ అని అన్నారు.

## వంశీచంద్ రెడ్డి నామినేషన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక : మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నేడు పార్లమెంటు అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసేందుకు ముఖ్య అతిథిగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో హాజరై దాఖలు చేసేందుకు వస్తున్నారు కావున ఈ కార్యక్రమాన్ని నవపేట్ మండలం కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఎన్‌ఎస్యూఐ యువజన కాంగ్రెస్ నాయకులు ఎస్టీ సెల్ బిసి సెల్ మైనార్టీ సెల్ ఎస్సీ సెల్ నాయకులు, మహిళ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయం

- నన్ను ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంటులో పాలమూరు గొంతు నవత
- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి
- ప్రతి కార్యకర్త కష్టపడి వంశన్నను గెలిపించాలి - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అధ్యక్షనతో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి వారి గ్రామాల పరిధిలోని సమస్యలను గురించి మండల మరియు జిల్లా నాయకత్వానికి వివరించారు. మా గ్రామాలలో ప్రధానమైన సమస్యను త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు. అదేవిధంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు బాగుపడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలన్నారు. కార్యకర్తలు శ్రమపడి మన ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి ని కూడా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వంశీచందర్ రెడ్డికి మద్దతుగా ఓట్లు వేయించాలని కోరారు. నాలుగు నెలల్లోనే నియోజకవర్గానికి 14:30 కోట్ల నిధులను తెచ్చి ఆయా మండలాల్లో సిసి రోడ్లు వేయిస్తున్నానని అన్నారు. నర్వ మండలానికి మూడు కోట్ల నర నిధులను శాంక్షన్ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా సిసి రోడ్లకు ఒక్క కోటి 80 లక్షలు మరియు పాఠశాలలకు మరమతు పనులను చేపట్టడానికి 55 లక్షల రూపాయలు త్రాగునీరుకు సంబంధించిన నిధులను ఇరవై ఒక్క లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నన్ను కడుపులో పెట్టుకొని మీ బిడ్డగా విజయం అందించినట్లు మన ఎంపీ అభ్యర్థి వంశీ అన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని నన్ను ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే పార్లమెంటులో పాలమూరు గొంతుకు నవ్వుతానని చెల్లా వంశిచందర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా మదిరెడ్డి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ చల్లా వంశీచందర్ రెడ్డిని పాలమూరు ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించి మన సత్తా ఏందో చూపిద్దామని ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు తెలిపారు. అదేవిధంగా మరికల్ మండలం కన్మనూరు నుండి మద్ది రెడ్డి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందమంది ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేసి నన్ను గెలిపించాలని ఆయన కోరారు మండలానికి జూనియర్ కళాశాల బస్టాండ్ సౌకర్యం తాగునీటి సౌకర్యం లేని గ్రామాలకు కాలువల ద్వారా నీరు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక అధ్యక్షులు కేశం నాగరాజుగౌడ్, బికేఆర్ ఫౌండేషన్ బాలకృష్ణారెడ్డి, జడ్పీచైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, పిసిసి కోర్ కమిటీ అధ్యక్షులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి, జగదభి రెడ్డి, కార్తీక్ రెడ్డి, మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు నీరాజ్, వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి త్రాగు నీరు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని తెలిపారు. సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల, మన ఊరు మనబడి పథకం కింద ఎంపికైన ఈ పాఠశాలల్లో చేపట్టిన పనులను తనిఖీ చేశారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన తాత్కాలిక మరమ్మత్తులు, తాగునీరు, ఫ్లోరింగ్, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లతో పాటు డిజిటల్ క్లాస్ రూమ్ లను అయన పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే లోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈ.ఈ భీమేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, మున్సిపల్ ఇంజనీర్ మేఘనాథ్ గౌడ్, ఎం.పి.డి.ఓ అబ్దుల్ జబ్బార్, మండల విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై డీజిల్, పెట్రోల్‌తో దాడికి యత్నం

(మొదటి పేజీ తరువాయి)

వర్గీయుల ద్వారా తెలిసింది. చర్చల కే వస్తే...డిజీల్, పెట్రోల్ ఎందుకు తెచ్చిన్నట్లు.!?

- వాస్తవికంగా ఎమ్మెల్యే దగ్గరకు చర్చలకు వస్తే చిన్నారెడ్డి వర్గీయులు వారి వెంట ఢిజీల్, పెట్రోల్ ఎందుకు తెచ్చుకున్నట్ల అని అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో చేరికలకు తెరలేపింది చిన్నారెడ్డి అని తెలిసి ఎమ్మెల్యే దగ్గరకు చర్చలకు ఎందుకొచ్చిన్నట్లని పలువురు చర్చించుకుంటున్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు చిన్నారెడ్డి వర్గయులు సంచలనాని కుట్ర చేశారని పలువురు ప్రశ్నించుకుంటున్నారు. అదే విధంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతల దృష్టిలో పడెందుకే ఈ దారుణ సంఘటనకు పూనుకున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుచున్నారు. ఏది ఏమైనా ఈలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ప్రజాస్వామిక పద్దతి కాదంటున్నారు. చిన్నారెడ్డి వర్గయులు చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు. అదే విధంగా ఈలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు లు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి : పిఆర్‌టియుడిమాండ్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** పిఆర్‌టియూ తెలంగాణ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల సమక్షంలో గురువారం పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం చెన్నయ్య , సుంకరి బిక్షం గౌడ్ పాత్రికేయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలు గడుస్తున్నా సరెండర్ విలువలు కానీ జిపిఎఫ్ బిల్లులు కానీ ఈ కుబేర్ లో ఉన్నప్పటికీ ఇప్పటివరకు వారి ఖాతాలలో జమ కాకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. వారి అవసరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ఇప్పటివరకు నిధులు రాకపోవడం వల్ల ప్రభుత్వం కాలయాపన చేయడం వల్ల నష్టం జరుగుతుందని వాపోయారు. 2011 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇస్తూ పదోన్నతి కల్పించేలా ఎన్ సి టి ఈ నుండి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందాలని ఆ తర్వాత నియామకమైన వారికి అంతర్గత టెట్ నిర్వహించి వారికి కొన్ని సంవత్సరాలు వెసులుబాటు కల్పించి అర్హత సాధించడానికి అవకాశం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలు కోడ్ ముగిసిన వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏలు ప్రకటించాలని పిఆర్సిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ వెంకట రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరికంటి బాలరాజ్, వి ఎల్ విజయ భూషణ్, నాయకులు సదానంద, స్వామి ,ఆనంద రెడ్డి, శ్రీహరిరావు, కురుమయ్య, విశాల్ కుమార్, నరసింహారెడ్డి, భాస్కర్ గౌడ్, కే .రాఘవేందర్, శ్రీనివాసులు ,జెసి వెంకటయ్య ,నర్సింలు, రామచందర్ పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లాలి



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** ఎండ తీవ్రత దుష్ట ఉపాధి పనులకు వెళ్లే కూలీలు ఉదయాన్నే పనులకు వెళ్లాలని అచ్చంపేట ఎంపీడీవో బాలచందర్ సృజన్ సూచించారు గురువారం మండలంలోని సింగారం పెద్ద తండా ఎద్దు మిట్ట తండా గ్రామ పంచాయతీలలో కూలీలు పనులు చేస్తున్న ప్రదేశానికి వెళ్లి వారికి తగు సలహాలు సూచనలు చేశారు. పని కావాలని కూలీలు దరఖాస్తు చేసుకుంటే ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులు కచ్చితంగా పని కల్పించడం జరుగుతుందన్నారు మాస్టర్లో నమోదైన పేర్లు హాజరైన కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం నిర్దేశించిన మెజర్మెంట్ ప్రకారం పనులు చేస్తే కనీస దినసరి వేతనం రూపాయలు 300 ప్రతిరోజు ఉపాధి కూలీలు పొందవచ్చని కూలీలకు సూచించారు ఈజీఎస్ ఈసీ భాస్కర్ టిఏ మహేష్ ,బాలస్వామి, రవి, నాయక్, పంచాయతీ కార్యదర్శులు మమతా నాయక్, ప్రదీప్ రావు, గోపాల, శివ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి ఘన స్వాగతం



**వెల్దండ :** కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గురువారం ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బూత్ కమిటీ సమ్మేళన కార్యక్రమానికి వెళు న్న సందర్భంగా మార్గమధ్యంలో ఆయనకు మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి. మాజీ ఎంపీటీసీ సభ్యులు జంగయ్య యాదవ్. పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి. నాయకులు శశిధర్ రెడ్డి దాసు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** తన ముందు బైకులు పై వెళ్తున్న వాహానదారులు ఇండికేటర్ వేయకుండా మలుపు తీసుకోవడంతో వేగంగా వస్తున్న బద్రీనాథ్ (24) అనే యువకుడు బైక్ అదుపతప్పి కిందపడి అక్కడిక్కడే మృతి చెందాడు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గుర వారం ఉదయం మృతుడు మహబూబ్నగర్ జిల్లా వీరన్నపేట నుంచి నాగర్కర్నూల్కు బైక్ వచ్చాడు. బిజినేపల్లి మండలం పాలెంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న టిఫిన్ సెంటర్లో లో టిఫిన్ చేసేందుకు బిజినేపల్లి మండలం గుడ్లనర్వ గ్రామానికి చెందిన మరో యువకుడు, ఖానాపూర్ గ్రామానికి చెందిన మరో ఇద్దరు యువకులు బైక్లను మలుపు తీసుకున్నారు. వేగంగా వస్తున్న మృతుడు వారిని గమనించి సడెన్గా బైక్ బ్రేక్లను వేయడంతో అదుపుతప్పి కిందపడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈఘటనపై మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు.

## ఉమామహేశ్వరుని దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట మండల పరిధిలోని శ్రీశైల ఉత్తరముక ద్వారమైన శ్రీ ఉమామ హేశ్వర స్వామిని గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించేం దుకు ముందుగా నాగర్‌కర్నూల్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ స్వామివారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత ర౦ ఆలయ అర్చకులు బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోతుగంటి భరత్ ప్రసాద్ తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే ప్రజా పాలన..

### - సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక

### - డిసిసి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని తెలంగాణ ప్రజలు నమ్మి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయమని డిసిసి జిల్లా అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. చిన్న చింతకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వజీర్ బాబు డిసిసి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జి . మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఎస్.సుధాకర్ రెడ్డి సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తానని ఆయన తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సంఘటితంగా పనిచేసే పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అప్పంపల్లి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ గ్రామ కార్యదర్శి జి ప్రతాప్ నాయకులు. ప్రదీప్ రెడ్డి . ఎద్దుల. మధుసూదన్ రెడ్డి జి. అనిల్ రెడ్డి ఎస్ .శేఖర్. అజీమ్. శ్యాం సన్ . జయరాజ్. జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయసంబంధిత అంశాలపై పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చు

### - పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సౌరబ్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ తన ఛాంబర్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ కు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల వ్యయసంబంధిత అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎవరైనా ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఫిర్యాదు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ . తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లాకు వచ్చిన ఎన్నికల పరిశీలకుల వివరాలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వ్యయ పరిశీలకులు నివాసముంటున్న కొల్లాపూర్ సోమశిల టూరిజం గెస్ట్ హౌస్ వద్ద ప్రతిరోజు ఉదయం 8:30 నుంచి ఉదయం 9:30, గంటల సమయంలో సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల సమయంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయా సంబంధించిన ఫిర్యాదుదారులు కలుసుకొని తమ ఫిర్యాదులను అందజేయొచ్చని ఆయన తెలిపారు. ఎన్నికల వ్యయ సంబంధిత అంశాలపై ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయదలచిన వారు అబ్జర్వర్ సెల్‌నెంబర్ 80198-32010, కు ఫోన్ చేయవచ్చన్నారు. వ్యయ పరిశీలకులు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాన్ని పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని మీడియా సర్టిఫికెట్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని పరిశీలించి అందులో జరుగుతున్న సోషల్ మీడియా, పెయిడ్ ఆర్టికల్స్, న్యూస్ రికార్డింగ్లు, అభ్యర్థులు యాడ్స్ సంబంధించి సర్టిఫికేట్లు తదితర వివరాలను వ్యయపరిశీలకులకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలియజేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక, ఇతర మాధ్యమాలలో వచ్చే రాజకీయ ప్రకటనలు నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు. 24 గంటలు పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ%-% విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూమ్ ద్వారా క్షేత్రస్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని వివరించారు. అలాగే జిల్లాలోని అన్ని చెక్ పోస్టుల వద్ద వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరా లను కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు, సత్వర చర్యలు చేపడుతున్నట్లు... మోడల్ కండక్ట్ కోడ్ (ఎంసీసీ), గ్రీవెన్స్ కమిటీలను పరిశీలించి అందులో జరుగుతున్న పనుల వివరాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వ్యయ పరిశీలకులకు వివరించారు. అనంతరం వ్యయ పరిశీలకులు సౌరబ్, కలెక్టరేట్ లోని ఎఫ్ 14 సమావేశ మందిరంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ వ్యయ నోడల్ అధికారులతో వ్యయ అబ్జర్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వారు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విధులపై అడిగి తెలుసుకోని, పలు సూచనలు అందజేశారు.

## బిజెపిలో చేరిన గుర్రాల రాంభూపాల్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గుర్రాల రాంభూపాల్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు. గురువారం పట్టణంలోని పద్మశాలి కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బిజెపి కామారెడ్డి ఎమ్మెల్యే కటేపల్లి వెంకటరమణారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సమక్షంలో గుర్రాల రాంభూపాల్ రెడ్డి తన అనుచరులతో బిజెపి పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా కటేపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విది, విధానాలు నచ్చి ఎంతోమంది స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు, ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని ముందు వరుసలో నిలిపి అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు, పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ 4వందల సీట్లతో విజయం సాధించడం ఖాయమన్నారు, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో భరత్ ప్రసాద్ ను గెలిపించుటకు కార్యకర్తలంతా సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా గిద్దె నర్సిరెడ్డి, గుజ్జరి శ్రీనివాస్, పున్న జగన్, రామకృష్ణ, పూరీ రాఘవేందర్, అరవింద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, నాయకులు కృష్ణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, సురేందర్, నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, బాబీ దేవ్, రవి గౌడ్, చందు ముదిరాజ్, నరేష్ గౌడ్, విజయ్, శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## కళాశాలల అనుమతుల రెన్యూవల్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో హాస్టల్ వసతి గల ఇంటర్మీడియట్ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలల అనుమతుల కొరకు ఫ్రెష్ , రెన్యువల్ చేసుకొనుటకు ఆయా యాజమాన్యాలు ఈ నెల 18 నుంచి 27వ తేదీ వరకు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈ బీసీ, మైనారిటీ, దివ్యాంగుల ఇంటర్మీడియట్ కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె పేర్కొన్నారు.

## ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో కాలప్ప



**కోయిలకొండ మేజం ్న్యూస్:** మండలంలో ప్రజలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులను సద్విని యోగం చేసుకో వాలని ఎంపీడీవో కాలప్ప తెలిపారు. గురువారం మండ లంలో ఉన్న పారుపల్లి గ్రామం పంచాయతీ లో వున్న ఉపాధి కూలీలకు త్రాగునీటి సదుపాయం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఎంపీడీవో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రభుత్వం ఉపాధి కూలీలకు అన్ని సదుపాయాలు కల్పించిందని తెలిపారు. ఎండలు బాగా ఉండడం వలన కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహమ్మద్ హైమద్ ,ఫీల్డ్ అసిస్టెంట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మల్దకల్ మండల అధ్యక్షుడు

### - కండువా కప్పి ఆహ్వానించిన జెడ్పీచైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేషంపల్లి నర్సింహులు జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని,నిరుపేద ప్రజల సంక్షేమ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు శేషం పల్లి నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిమ్మప్ప, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, నాగేంద్ర యాదవ్,రాధాకృష్ణ, భాస్కర్ యాదవ్,పెద్దొడ్డి రామకృష్ణ, తుమ్మల నర్సింహులు, డి.ఆర్, శ్రీధర్, నంబర్ నర్సింహులు, మోహన్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ది దసరా భోజనం, స్నాక్స్, కేఫ్ సెంటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**గద్వాల మేజర్ న్యూస్** గద్వాల జిల్లా కేంద్రంలోని రాజావీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ది దసరా భోజనం,స్నాక్స్,కేఫ్ సెంటర్ ను మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ రిబ్బన్ కట్టింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసి మంచి లావాదేవీలు జరగాలని భగవంతుడుని కోరుకున్నట్లు అయన తెలిపారు. అనంతరం చైర్మన్ కేశవ్ కి హెూటల్ యాజమాన్యం బన్నీ శేఖర్ సంజీవ్ శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎంపి మహమ్మద్ తిమ్మోజీ నాగులు యాదవ్ స్వామి నాయుడు రాంచంద్రర్ సూరి మరియు ఎస్‌విఆర్ రాజు భాస్కర్ రెడ్డి కమ్మరి రాము యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పాయింటును మరిచిన అధికారులు

- గంటల తరబడి మండుటెండలో మీడియా ప్రతినిధులు
- పార్లమెంట్ నామినేషన్ కేంద్రం వద్ద ఇబ్బంది పడ్డ మీడియా ప్రతినిధులు
- జర్నలిస్టుల పట్ల జిల్లా ఐఅండ్‌పీఆర్ అధికారుల నిర్లక్ష్యం
- మీడియా ప్రతినిధులు నిలదీస్తే నా డ్యూటీ నేను చేస్తున్నానని తప్పించుకున్న డిపిఆర్ఓ





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జర్నలిస్టుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం గురువారం నుండి ప్రారంభమైన పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఘట్టం మొదటి రోజే జర్నలిస్టులకు చేదు అనుభవం ఎదురయింది. ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్లు దాటిన తర్వాత ఒక మీడియా పాయింటును ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ప్రతి ఎన్నికల సమయంలో ముందుగానే జర్నలిస్టుతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల సమయంలో జర్నలిస్టుల పాత్ర, సౌకర్యాల కల్పన కోసం అధికారుల విధుల పై సమావేశాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీ ఇదిలా ఉండగా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారినీ ఈ విషయమై సంప్రదించిన నిర్లక్ష్యంగా వ్యవహరించారని జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. తన డ్యూటీ తాను చేస్తున్నానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేశారు. మీడియాకు వీడియోలు ఫోటోలు ఇస్తున్నాము కదా అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పడం పట్ల జర్నలిస్టులు విస్మయం వ్యక్తం చేశారు. మీడియా పాయింటును ఏర్పాటు చేయడం పట్ల ఎందుకు నిర్లక్ష్యం వహించారని కనీసం ఒక టెంటు, తాగునీరు కూడా అందుబాటు ఉంచలేదని డీపిఆర్ఓ కిరణ్ కుమార్ తో పలువురు జర్నలిస్టులు వాగ్వివాదానికి దిగారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా జడ్పీ హైస్కూల్ ప్రధాన ద్వారం వద్ద మీడియా పాయింటును ఏర్పాటు చేశారని జర్నలిస్టులు డీపీఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. మీడియా పట్ల అధికారుల తీరును పలు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో,వీడియో జర్నలిస్టులు అసహనం వ్యక్తం చేస్తూ ఈ విషయంపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మీడియాకు సౌకర్యాలు కల్పించడంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు నిర్లక్ష్యం తగదని తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ మీడియాకు సౌకర్యాలు కల్పించాలని ఉన్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులకు మీడియాకు వారధులుగా ఉండాల్సిన జిల్లా పౌరా సంబంధాల శాఖ అధికారులు నియంతృత్వ ధోరణినితో వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి చర్యలు మానుకోకపోతే జర్నలిస్టులను సమీకరించి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. వీరితో పాటు ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో,వీడియో జర్నలిస్టులు ఉన్నారు.

# ఐఎస్ఐ విద్యుత్ పరికరాలనే వాడాలి

- ఈనెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక దళ వారోత్సవాలు
- జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీ దాస్ - ఐఎస్ఐ విద్యుత్ పరికరాలనే వాడాలి





**గద్వాల మేజర్ న్యూస్ :** గృహాలు వ్యాపార సముదాయాలు నిర్మించేవారు ఐఎస్ఐ మార్కు గల విద్యుత్ పరికరాలను వాడాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి దాస్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో నిర్వహిస్తున్నారు. 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపకశాల సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు దేశవ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాద సమయంలోనే కాకుండా వరదలు రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రమాదంలో ప్రకృతి వైపరీత్యాలలో ప్రాణ నష్టం జరగకుండా కాపాడుట మా ప్రధాన కర్తవ్యం అన్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు 101 కు సమాచారం మీ పేరు ఫోన్ నెంబర్ మరియు ప్రమాదం జరిగిన ప్రదేశం అడ్రస్ తమకు ఇవ్వాలన్నారు. గృహాలలో వంట ఇంటిలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐ ఎస్ ఐ ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలని ఉపయోగించాలన్నారు. వంటింటి క్రింద పై భాగాలలో గాలి వెలుతురు ఉండేటట్లు చూడాలన్నారు. గ్యాస్ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ ఆపివేయాలని గ్యాస్ లీక్ అవుతున్నట్టు సమాచారం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్ ఆపివేయాలన్నారు. ఆ సమయంలో ఎలక్ట్రిక్ స్విచ్లు వేయరాదని తెలిపారు. గోదాములో గిడ్డంగులు తాత్కాలిక నిర్మాణాలు పందిళ్లు లో జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులు జాగ్రత్త వహించి గడ్డివాములను ఒకే చోట కాకుండా కనీసం 30 అడుగుల దూరంలో వేసుకోవాలన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది గౌస్ పాషా, రామ్ దాస్, లక్ష్మీ నాయక్, ప్రకాష్ రెడ్డి, బుగ్గన, నాగరాజు, రాజశేఖర్ మైనుద్దీన్, శంకర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బావోజీ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన: డీఎస్పీ ఎన్.లింగయ్య



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా మద్దూరు, కొత్త పల్లి మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో బావోజీ జాతర ఈనెల 22వ తేదీ నుండి 25వరకు జరుగుతుండడంతో గిరిజనుల ఆధ్యాత్మిక గురువు శ్రీ లోక మాసందు దేవాలయానికి డీఎస్పీ ఎన్.లింగయ్య గురువారం వెళ్లి కాళికామాత ను దర్శించుకున్నారు. మద్దూర్ ఎస్సై రామ్ లాల్ తో కలిసి దేవాలయం పరిసరాలను పరిశీలించారు, జాతార సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రథోత్సవం జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను , భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగిందని. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించమని. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం వల్ల జాతరకు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పాయింట్స్, వాహనాల కొరకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో కలిసి పని చేయడం జరుగుతుందని అలాగే తెల్లవారుజామున రథోత్సవం జరిగే సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా బారికేట్స్ ఏర్పాటు, రథం చుట్టూ రోప్ పార్టీలతో పోలీసు బందోబస్తు, జాతరలో పోలీస్ పికెట్స్, ఫుట్ పెట్రోలింగ్, దొంగతనాలు, దోపిడీలు జరగకుండా మఫ్టీలో పోలీసుల నిఘా ఏర్పాట్లు చేసినట్లు జాతరలో ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూం ఉంటుందని జాతరకు వచ్చే భక్తులు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని డిఎస్పీ ఎన్.లింగయ్య తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ చర్యను ఖండిస్తున్నాం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ గౌడ్ వనపర్తి ఎమ్మెల్యే ఇంటిదగ్గర ఒంటిమీద పెట్రోల్ పోసుకొని నిరసన చేయడం పట్ల గోపాల్పేట కాంగ్రెస్ గ్రామ కమిటీ ఖండిస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా టౌన్ అధ్యక్షుడు శివన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఇద్దరు ముగ్గురు టీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం పట్ల వ్యతిరేకం చేస్తే రేవల్లి మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి చేర్చుకోవడం గణేష్ గౌడ్ కు కనిపించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్ గోపాల్పేటకు వచ్చిన సందర్భంగా ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పోవడం తప్ప అందర్నీ కలుపుకొని చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బాలపీరు చంద్రశేఖర్ వాడు సభ్యుడు కేతపల్లి వెంకటయ్య మెకానిక్ శంకర్ గంటా వెంకట్ రెడ్డి నాయకులు ఉన్నారు.

## ప్రతి ఆశా కార్యకర్త హెచ్బి పరీక్ష చేయించుకోవాలి - ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము గట్టు మండలం నందు ఇందువాసి గ్రామంలో పనిచేస్తున్న సుధారాణి ఆశ కార్యకర్త కొద్ది రోజులుగా రక్తహీనతతో బాధపడుతూ పరీక్షలు నిర్వహించుకోగా 4.9 గ్రామ్స్ ఉన్నదని రిపోర్ట్ వచ్చిన వెంటనే ఈ రోజు జిల్లా కోఆర్డినేటర్ శ్యాంసుందర్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 4.9 గ్రాములు ఉన్నదని తెలుపగా వెంటనే రిపోర్టులు తీసుకొని వస్తే శ్యాంసుందర్ జిల్లా ఆస్పత్రి నందు అడ్మిట్ చేసి బి పాజిటివ్ బ్లడ్ గ్రూప్ ఒక యూనిట్ ని ఎక్కియడం జరిగింది. రెండు రోజుల తర్వాత మళ్లీ జిల్లా ఆసుపత్రి నందు అడ్మిట్ అవ్వమని ఇంకో యూనిట్ ఎక్కించిన తర్వాత పరీక్ష అనంతరం హెచ్బి పెరిగితే ఆ తర్వాత మంచి పౌష్టిక ఆహారం ద్వారా రక్తాన్ని పెంచుకోవ దానికి వీలు అవుతుందని తెలిపారు. గ్రామాలలో ఉన్న అందరికీ కూడా ఆరోగ్య పరీక్షలు చేపించుకోవాలని ఆశా కార్యకర్త మోటివేట్ చేయాలని మరియు జిల్లాలో ఉన్న ప్రతి ఆశ కార్యకర్త టీహబ్ నందు పరీక్షలు నిర్వహించుకోవాలని జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్యాంసుందర్, మక్బూద్ తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న శేరి వెంకటపూర్ గ్రామపంచాయతీ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నారాయణపేట బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మహబూబ్నగర్ టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రులు మంత్రి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి ,అంజయ్య యాదవ్ , చిట్టెం రామ్మోహన్ రెడ్డి, హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కన్నుల పండుగగా రథోత్సవ వేడుకలు



**వడ్డేపల్లి మనపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కల్లుకుంట్ల గ్రామం నందు వెలసిన శ్రీ గురుదత్త క్షేత్రం నందు రథోత్సవ వేడుకలు అభిషేక వేడుకలు కళ్యాణోత్సవ వేడుకలు నందికోల సేవ అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ క్షేత్రం నందు ప్రతి సంవత్సరం శ్రీ గురుదత్త కల్యాణోత్సవమునకు ఇతర రాష్ట్రాల నుంచి వందలాది భక్తులు తరలి వచ్చి గురు దత్తాత్రేయుని రథమును, కళ్యాణోత్సవం ను భక్తిశ్రద్ధలతో పాల్గొని మహా గురు దర్శనంతో తదుపరి అన్నసంతర్పణ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారికి బస ఏర్పాటు చేసి భజన కార్యక్రమం చేస్తారు. ఇలా ప్రతి సంవత్సరం శ్రీ గురుదత్త క్షేత్రంలో వెలసిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి కళ్యాణోత్సవం జరపడం వారికి వస్తున్న సంప్రదాయం. ఇక్కడ రథోత్సవమునకు నూతన దంపతులు, భక్తులు వేలాదిమందిగా తరలి వస్తారని అక్కడి ప్రథమ పూజారి శ్రీ సద్గురు రంగనాయక స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడికి సంబంధించిన పూజారులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే దేశంలో సమర్థవంతమైన పాలన

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పథకాలే గెలుపునకు పునాది అని, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ సమర్థవంతమైన పాలనతోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో గురువారం నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం చేస్తూ చేస్తూ మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గెలుపులకు పునాదులని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే దేశ వ్యాప్తంగా చేపట్టబోయే కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఐదు న్యాయాల గ్యారెంటీ పథకాలు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ,ప్రజల సంక్షేమానికి అమలు చేసే పథకాల గురించి క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. పేద ప్రజలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ విధానాలే దేశానికి మేలు అని అన్నారు. రాష్ట్రంలో పారదర్శకంగా కాంగ్రెస్ పాలన సాగుతున్నదని, గ్యారెంటీ హామీలను పక్కగా అమలు చేసి పేదలను ఆదుకోనడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు చర్యలు చేపట్టిందని, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తి స్థాయిలో గ్యారెంటీ పథకాల అమల్లోకి వస్తాయని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలు ప్రజల వద్దకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు పార్టీకి వెన్నెముక లాంటివారని అన్నారు. కార్యకర్తలు, నాయకులు సమిష్టి కృషి ఫలితంగానే ప్రజలు కాంగ్రెస్ వైపు మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతూ అధికారమిస్తూ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని, అచ్చంపేట ఎమ్మెల్యేగా ఉమ్మడి జిల్లాలలోనే రికార్డ్ స్థాయిలో భారీ విజయాన్ని అందించాలని అదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, జ్ఞానేశ్వర్ రెడ్డి ,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు యువజన ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలి : జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** హీట్వేవ్ పెరుగుదలపై జిల్లా కలెక్టర్ శ్రీ ఉదయ్ కుమార్ వైద్య మరియు ఆరోగ్య శాఖ లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ... ఈసారి వేసవి తీవ్రత అధికంగా ఉంటుందని, ఏప్రిల్ నుంచి జూన్ మధ్యలో వేడిగాలు, వేసవి తాపం పెరగడంవల్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చని భారత వాతావరణశాఖ (ఐఎండీ) హెచ్చరిస్తోందని.. రాబోయే మూడు నెలల్లో దేశ వ్యాప్తంగా వేడి గాలులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని, సాధారణంగా వేడిగాలుల తీవ్రత ఒకటి నుంచి మూడు రోజులు ఉండాలి. కానీ ఈసారి మాత్రం మూడు నెలల్లో 10 నుంచి 20 రోజుల పాటు ఆ ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు అంటున్నారు. ఇది మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ... జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సన్ స్ట్రోక్కు గురికా కుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వేడిగాలులు, ఎండలవల్ల సమస్యలు ఎదురైతే వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు అనిపిస్తే ప్రజలెవరూ ఆందోళనకు గురి కాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసామని తెలిపారు. అత్యవసరం అయితే జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో హీట్వేవ్ చికిత్సల కోసం 20 బెడ్లతో ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసరం అయితే జిల్లా ఆసుపత్రికి తరలించడం కోసం 108 వాహనాలలో ప్రత్యేక చికిత్సా కోసం ఐస్ పాక్స్ అందుబాటులో ఉంచామని, 108 వాహన సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ గారు, ప్రోగ్రామ్ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యన్మంగండ్ల మాజీ సర్పంచ్ భాస్కర్

### - కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**నవాబుపేట మేజర్‌న్యూస్:** దేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని గురువారం నవాబు పేట్ మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ భాస్కర్,మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ మైసయ్య, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్ తోపాటు 30 కార్యకర్తలు నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, మండల అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, డీసీసీ ఎస్టీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ నీల్య నాయక్, మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజశేఖర్, సత్యనారాయణ గౌడ్, కోనింటి శ్రీను, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన నాగర్ కర్నూల్ బిఎస్పి పార్లమెంట్ అభ్యర్థి మంద జగనాథ్



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మాయావతి ఆధ్వర్యంలో బిఎస్పి పార్టీలో చేరిన తరవాత సొంత గ్రామం కొండేర్ కి వచ్చిన తరవాత గురువారం బిఎస్పి ముఖ్య కార్యాకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.కార్యాకర్తలు అంత ఏకదీక్షతో బాబా సాహెబ్ అంబేద్కర్, కాన్షి రామ్ ఆశయాలకి అనుకున్నలంగా సమసమాజ నిర్మాణానికి మరియు అని రంగాలలో బహుజన్లు పైకి రావడానికి అంబేద్కర్ గారు చేపినట్లు రాజాధికారమే అంతిమ లక్ష్యం అనే ధృష్టిలో పెట్టుకోని బిఎస్పి నాయకులు కార్యకర్తలు ప్రజల దగరికి వెళ్లి బిఎస్పి ఉదేశ్యలను బహుజనులకు వివరిస్తూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం బిఎస్పి గెలిచే విధంగా పని చేయాలి అని కార్యకర్తలకు చెప్పడం జరిగింది. ఈరోజు నుండే కార్యకర్తలు ప్రచారాలు మొదలు పెట్టాలి అని విజయమే అంతిమ లక్ష్యం గా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కృష్ణ,గద్వాల్ జిల్లా ఆకేపోగు రాంబాబు, జిల్లా ఆర్గనైజార్ రేపల్లి రాజు, గద్వాల్ ఇంచార్జ్ సునంద,యేసు రాజు, గద్వాల్ ఉప సవరన్న, గద్వాల్ కోశాధికారి ఆకేపోగు వెంకట్ నాయకులు, కార్యకర్తలు పాలోగొన్నారు.

## ప్రభుత్వ బడులల్లో పారిశుద్ధ కార్మికులను నియమించండి - పిఆర్టియుటి ఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్

**మహబూబ్నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట ప్రభుత్వం కలెక్టర్ల ద్వారా నేరుగా పాఠశాల ల్లో నెలకొని ఉన్న త్రాగునీరు టాయిలెట్స్ కరెంట్ మరియు మైనర్ రిపేర్లకు సంబంధించిన వాటిని ఈ వేసవిలోపు పూర్తి చేసి ఉపాధ్యాయులకు సదుపాయాలు కల్పించడానికి నేరుగా పాఠశాల అకౌంట్లోకి డబ్బులు జమ చేయడానికి సంఘ పక్షాన హర్షిస్తున్నామని జిల్లా పిఆర్టియు అధ్యక్షుడు మరికంటి బాలరాజ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో ఎన్ని సదుపాయాలు కల్పిస్తున్నప్పటికిని పరిశుద్ధ కార్మికులను వాచ్మెన్లను నియమించకపోవడం వల్ల పాఠశాలల్లో ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. పాఠశాలల్లో వాచ్మెన్లను పారిశుధ్య కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మౌలానా బి అనారోగ్యంతో మృతి చెందిన తో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి 5000 రూపాయలు పంపించగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన మౌలానాబి మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శివారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దుఃఖంతో రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు నాయకులు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు కే వెంకటయ్య పార్థసారథి,బి శాంతయ్య మెకానిక్ శంకర్ మేస్త్రి శివ కృష్ణయ్య బాలయ్య నాగరాజు పర్వతాలు శివుడు కోదండం.

## ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి : పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపతి సింగ్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు చేపట్ట నందున పాఠశాల విద్యార్థులకు సరైన బోధన అందడం లేదు కావున ప్రభుత్వం స్పందించి ఈ వేసవిలోనే ఉపాధ్యాయుల పదోన్నతులు,అనంతరం బదిలీలు చేపట్టాలని పీఆర్టీయు తెలంగాణ మండల అధ్యక్షుడు శ్యాం సుందర్ రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు.ఈ పదోన్నతులలో 2010 కన్నా ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌నుండి మినహాయింపు ఇవ్వాలి. అదేవిధంగా ఈ వేసవిలోనే పాఠశాల మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయడమైనది. ఇందులో వేసవికాలం మొత్తం ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేయవలసిన అవసరం ఉంటుంది. కావున వారికి ఈఎల్స్ మంజూరు చేయాలి అని అన్నారు. అదేవిధంగా 2016లో వేసవికాలంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించి ,అమలు చేసిన ఉపాధ్యాయులందరికీ అప్పటి ప్రభుత్వం ఇయల్స్ ఇస్తామని వాగ్దానం చేసినప్పటికీ, నెరవేర్చలేదు. కావున ఆ ఈఎల్స్ కూడా మంజూరు చేయాలని కోరారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 20,610/-రూ. లిక్కర్ పట్టివేత



**మక్తల్, మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కటికే ఫయాజ్ %ం/శీ% కటికే రాజా అనే వ్యక్తి మక్తల్ నుండి గుడిగండ్లకు అక్రమంగా మద్యం తరలిస్తుంటే టాస్క్ ఫోర్స్ పోలీసులు మక్తల్ శివారులో అతని వద్ద 15.97 లిక్కర్ వాటి విలువ 14,820 రూ. లిక్కర్ పట్టుకొన్నారు. కుమ్మరి లక్ష్మణ్ బొందలకుంట గ్రామానికి చెందిన వ్యక్తి మక్తల్ నుండి బొందలకుంట గ్రామానికి మద్యం తరలిస్తుంటే మక్తల్ శివారులో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అతని వద్ద నుండి 9.77 లీటర్లు. వాటి విలువ 5,790/- రూ ఉంటుందని అట్టి మద్యం పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న కటికే ఫయాజ్, కుమ్మరి లక్ష్మణ్ లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు అక్రమంగా మద్యం, నగదు, ఇతర విలువైన వస్తువులు రవాణా చేయరాదని ఒకవేళ అలా చేస్తే వాటిని సీజ్ చేయడం జరుగుతుందని యస్.ఐ హెచ్చరించారు.

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** గురువారం జరిగిన నారాయణపేట జిల్లా కేంద్రంలోని వివిధ శుభకార్యాలకు మాజీ శాసనసభ్యులు, జిల్లా భారాస పార్టీ అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. 9వ వార్డులో బుల్లెట్ రాజు సోదరుని వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం : పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్ల వంశి చందర్ రెడ్డి







**చిన్న చింతకుంట, మేజర్‌న్యూస్ :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంగా పనిచేయాలని పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పి చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి స్వగృహంలో బి ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరికల కార్యక్రమానికి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు.వీరి సమక్షంలో చిన్న చింతకుంట, మద్దూరు, ఉంద్యాల, అమ్మాపూర్, పర్దీపూర్ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో ముచ్చింతల సింగల్ విండో చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి, శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, చిన్నచింతకుంట ఎంపిటిసి ఉషారాణి, ఉంద్యాల ,మద్దూరు గ్రామ మాజీ సర్పంచులు కవిత హనుమంతు, అంజనమ్మ బాలవర్ధన్, సీనియర్. పాత్రికేయులు గంజి బాలరాజు. విష్ణువర్ధన్ గౌడ్, చిన్న చింతకుంట బి ఆర్ ఎస్ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు పోర్ల వెంకటేష్, సింగిల్ విండో డైరెక్టర్లు లతోపాటు ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నేడు పార్లమెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నారని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని గ్రామ గ్రామాన కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరుకావాలని చల్లా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి, పార్లమెంటు ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజా శ్రీరాం భూపాల్, జలంధర్ రెడ్డి, అరవింద్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్, కోఆప్షన్ నెంబర్ మహమూద్,,ప్రదీప్ రెడ్డి, విజయసారథి రెడ్డి దామోదర్. మాజీ కోఆప్షన్ జి జి పౌలు, శేఖర్. ప్రతాప్. జయరాజ్. శ్యాం సన్. సురేష్, గూడూరు శేఖర్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** 2024 పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద, కార్మిక కర్షక వ్యతిరేక బిజెపి పార్టీని ఓడించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ్య నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ.. ఈ దేశ రైతాంగాన్ని దేశ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని బిజెపి ప్రభుత్వం మోసం చేసిందని ఎన్నికలవేళ వికసిద్భారత్ సుస్థిర అభివృద్ధి రామరాజ్యం స్థాపన వంటి నినాదాలతో మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు జిమ్మిక్కులు చేస్తుందని వారు అన్నారు. ఈ దేశంలో కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేసిందని నిత్యవసర వస్తువుల ధరలు ద్రవ్యాలు బలం నిరుద్యోగం వంటి కీలక సమస్యలను కార్మికులను ఇతర ప్రజానీకాని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని ఆర్థిక సమస్యలతో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి రాజ్యాంగ హక్కులు లౌకిక తత్వం సామాజిక న్యాయం అంటే కీలక సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయని దేశ ఆర్థిక సార్వభౌమత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఓటును బాధ్యత తోను ఇండియా కూటమికి వేసి గెలిపించాలని వారు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం చేస్తూ కార్పోరేట్ సంస్థలకు అందలం ఎక్కిస్తున్నారని రైల్వే రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ 109 రూట్ లను 150 యొక్క ప్రైవేటు రైళ్లకు అనుమతినిచ్చిందని దేశంలోని 41 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ఏడు కార్పోరేషన్లను విడగొట్టి రక్షణ రంగంలో ప్రైవేటీకరణ తెరలేపిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు ప్రజలు ఈ దేశంలో రోజువారిగా ఎదుర్కొంటున్న సమస్యలకు విధానాలకు రాజకీయాలకు అవినాభా సంబంధం లే ఉంది కార్మిక వర్గ ప్రధాన సమస్యల పరిష్కారం కోసం కావాలంటే బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని ఈ విధానాలను అమలు చేస్తున్న బిజెపిని ఓడించాలని ఈ పార్లమెంటు ఎన్నికల్లో సామాన్యులకు శతకోటీశ్వరులకు మధ్య పోటీగా జరుగుతున్నాయని కార్మిక వర్గానికి ప్రజలకు ఇది పరీక్ష సమయం రాష్ట్రంలోని కార్మికుల ఉద్యోగులు బిజెపి మోసపూరిత వాగ్దానాలు ప్రలోభాలు భావోద్వేగాలకు గురికాకుండా చైతన్యం ప్రదర్శించాలని సిపిఎం పార్టీ కోరుతున్నది మతోన్మాదా కార్పొరేట్ బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించాలని ఇండియా టీం కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పిలుపునిస్తున్నది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వీ పర్వతాలు, కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు బి ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు శంకర నాయక్ మల్లేష్ నరసింహ ఈశ్వర్ అశోక్ శివ వర్మ నాగరాజు కాశన్న, కృష్ణయ్య భాస్కర్ దశరథం పార్టీ గ్రామ కార్యదర్శులు మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారి చికిత్స కు రూ: పది వేలు పింఛన్ డబ్బులు అందజేత



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని సాయి నగర్ కాలనికి చెందిన రిటైర్డ్ జిహెచ్ఎం, వాకర్స్ క్లబ్ గౌరవ సలహాదారులు నర్సోజి ప్రగతి అనే విద్యార్థినికి గుండె ఆపరేషన్ చికిత్స నిమిత్తం తన పింఛన్ నుండి రూ: 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. సాయినగర్ కాలనీకి చెందిన మహేశ్వరి రాఘవేందర్ కుమార్తె ప్రగతి సాయి నగర్ ప్రభుత్వ పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతుంది. గుండెకు రంధ్రం పడి అనారోగ్యంతో బాధపడుతున్నది. చాలా ఆస్పత్రులకు తెప్పి చికిత్స చేయించిన తగ్గలేదు. చివరికి ఆపరేషన్ కోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో చలించిన రిటైర్డ్ జీ నర్సోజి తనకు ప్రతి నెల వచ్చే పింఛన్ను చిన్నారి బాలిక వైద్య ఖర్చులకోసం అందజేశారు. తాను ఈనెల ఖర్చులను తగ్గించుకుంటానని కానీ చిన్నారి బాలిక ప్రాణాలతో బతికితే అదేచాలని నర్సోజి పేర్కొన్నారు. తోటి వారిని తమ వంతుగా ఆదుకోవడం మానవ ధర్మమని తెలిపారు. నర్సోజి దంపతుల గొప్ప మనసుకి తాము జీవితాంతం రుణపడి ఉంటామని చిన్నారి తల్లి ఉమామహేశ్వరి రోదిస్తూ పేర్కొంది. తమ కుమార్తెకు హైదరాబాద్కు తీసుకెళ్లడానికి కనీసం చార్జీకి కూడా డబ్బులు లేవని ఇలాంటి పరిస్థితులలో 10 వేలు సాయం చేసే అదుక్కున్నారని పేర్కొంది.

## ఎమ్మెల్యే మెఘరెడ్డి పై దాడి అసాంఘిక కార్యక్రమం, మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ, వాడల పర్వతాల అనే నేను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా గత పది సంవత్సరాల నుండి అధికారం లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలం, అలాంటి మాకు తెలియకుండా నా మండలంలో జెడ్పిటిసి భీమయ్యని, జానకిరామ్ రెడ్డిని, సింగల్ విండో చైర్మన్ రఘు యాదవ్ ని, చాలామంది కార్యకర్తలు ఎంతోమందిని పార్టీలో కలుపుకున్న కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి చేర్చుకున్నారు. కానీ నేడు ఆయన అనుచరులు కొందరు బాటిళ్లలో పెట్రోల్ నింపుకొని వచ్చి వనపర్తి ఎమ్మెల్యే మెఘరెడ్డి వారికి తెలియకుండా కాంగ్రెస్ పార్టీ లో ఇతర పార్టీ ల వారిని చేర్చుకున్నారు అని ఎమ్మెల్యే మెఘరెడ్డి పై దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటు అని ఇలాంటి అసాంఘిక చర్యలు పార్టీ నీ ప్రమాదకరం అన్నారు. ఆరోజు చిన్నారెడ్డి చేసిన పనికి నేను కూడా ఆయన ఇంటి ముందు పెట్రోల్ బాటిల్లతో వెళ్లి నిరసన తెలియజేయాలి. కానీ కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న అభిమానంతో పార్టీ అధిష్టానం మేరకు పని చేశాము.కానీ నేడు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి యొక్క అనుచరులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు, వారికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పార్టీ అధిష్టాన నిర్ణయాలు కార్యకర్తల అభివృద్ధి ఇవన్నీ వారికి పట్టవు ఇలాగే కొనసాగితే మేము కూడా వారిపై ఉన్న వ్యతిరేకతను నిర్మొహమాటంగా బయటపెడతామని హెచ్చరిస్తున్నాం.

## బండలాగుడు పోటీలు ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** ఈరోజు తాటిపాముల గ్రామం లో శ్రీ రామ నవమిని పురస్కరించుకొని తాటిపాముల గ్రామ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. ఇట్టి కార్యక్రమానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి తాటిపాముల గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికడం జరిగింది. ఇట్టి కార్యక్రమ నిర్వహన కోసం ఎమ్మెల్యే మేఘా రెడ్డి 140000/- (కబడ్డీ పోటీలకుంక్రికెట్) మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గారు 30000/- (క్రికెట్ కోసం) తాటిపాముల మాజీ ఎంపిటిసి పలుస రాజా గౌడు 10000/- (క్రికెట్ సీల్డ్‌లకోసం) సహకరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టీ సాయి చరణ్ రెడ్డి, లక్కాకుల సతీష్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజా గౌడు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న,శ్రీరంగాపూర్ సింగిల్ విండో డైరెక్టర్ లి%శ్రీ%వాసుదేవ రెడ్డి,తాటిపాముల కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య నాయుడు, శేఖర్, రంజిత్, కంబాలాపూర్ మల్లేష్, తెలుగు రాములు, తిరుపతి రెడ్డి, రాములు, రామచంద్రి, మరియు మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు తాటిపాముల గ్రామ ప్రజలు... తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల విద్యుత్ ఉపకేంద్రం లో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం ఆయిల్ సీడ్ ఫీడర్(సిటి మార్చే కార్యక్రమం ఉన్నందువలన) ఉదయం 5.30 గంటలు నుంచి 7.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎడిఈ రమేష్ బాబు తెలిపారు. అందులో భాగంగా 33కెవి ఆయిల్ సీడ్ లీడర్ పైన ఉన్న బీరెల్లి, వీరాపురం, పూడూరు, బిచుపల్లి సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది కావున వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా డ్యాం రోడ్డులో ఉన్న 33 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నుండి 11 కేవీ కొత్తపల్లి ఫిడర్ చెట్లు తాకి విద్యుత్ అంతరాయం ఏర్పడుతున్నందువల్ల చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు శుక్రవారం మధ్యాహ్నం 03:30 గంటల నుండి 05:30 వరకు 11కేవీ కొత్తపల్లి ఫీడర్ పైన ఎల్సి తీసుకుంటారన్నారు. అందువలన గద్వాల సబ్ - డివిజన్ పరిధిలోని గద్వాల రూరల్ సెక్షన్ పరిధిలోని కొత్తపల్లి, గుంటుపల్లి గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. కెటిదొడ్డి మండల పరిధిలోని గంగన్ పల్లి 132కేవీ సబ్‌స్టేషన్ నుండి వచ్చే 33కేవీ నందిన్నె ఫీడర్ పైన విద్యుత్ తీగలకు తాకుచున్న చెట్ల కొమ్మలు తొలగించడం జరుగుతుందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5.00 వరకు నందిన్నె సబ్ స్టేషన్ పరిదిలో ఉన్న కుచినేర్ల, మల్లాపూరం, నందిన్నె, గువ్వలదిన్నే, ఇర్కిచెడు గ్రామలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. కావున విద్యుత్ వినియోగదార్లు, రైతులు విద్యుత్ శాఖ వారితో సహకరించాలని కోరారు.

## ఘనంగా ముగిసిన ఎన్ పి ఎల్-1 టోర్నమెంట్



**శ్రీరంగాపూర్** మండల కేంద్రంలోని నాగసానిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకుని నిర్వహించినటువంటి లిఎన్ పి ఎల్-1 క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా... గెలుపొందిన టీమ్ లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ యొక్క బహుమతుల ప్రధానం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ యొక్క బహుమతుల ప్రదాత: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి మొదటి బహుమతి 25000 /- వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క ఎన్పిఎల్-1 విన్నర్స్ టీం సీ ఎస్ కింగ్స్. రెండవ బహుమతి దాత శ్రీరంగాపూర్ మండలం సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు 20000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. రన్నర్స్ టీం విక్టరీ విరాట్ టీం. అదేవిధంగా క్రికెట్ కిట్టు కోసం డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి 15000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శివ నారాయణ, మండల గౌరవ అధ్యక్షులు ఈశ్వరన్న, నాగసానిపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న,నాగసానిపల్లె గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసులు, నాగసానిపల్లె కాంగ్రెస్ నాయకులు చిన్నగోవిందు,పరుశరామ్,కురుమన్న, తిరుపతయ్య, లోకేష్, వెంకట నరసింహ, ఎన్ పి ఎల్ మేనేజ్మెంట్ మరియు ఆయా టీం ప్లేయర్స్...మరియు నాగసానిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామాలయంలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం



**లింగాల, మేజర్ న్యూస్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన సీతా రామ చంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా లింగాల లోని కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. నవమి నాడు సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరుగగా మరుసటి రోజు గురువారం దశమిన ఆనవాయితిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం భక్తులుగా తిలకిస్తుండగా, వేద పండితులు ధరూరు రామాచార్యులు, సుదర్శనాచార్యులు మంత్రోచ్ఛరణలు ,మంగళ వాయిద్యాలు మధ్య శ్రీ రామ పట్టాభిషేకం సాంప్రదాయ రీతిలో ఘనంగా జరిపించారు. పట్టాభిషేక మహోత్సవం కేవలం శ్రీరామునికి మాత్రమే జరిపించారు. తర్వాత ఆలయ గర్భగుడిలో గల సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్రుని మూలవిరాట్లకు పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా రామాలయఅభివృద్ధికమిటీఅధ్యక్షులుపూజారిభాస్కర్ చర్యలు తీసుకున్నారు.

## అంజనీ మాత సేవా సమితి ఆధ్వర్యంలో సీతారామ పురస్కారాలు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అంజనేయ మాత సేవా సమితి ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి గాను కరోనా సమయంలో ఆదివాసీలకు విశిష్ట సేవలు అందించిన గట్టు అశోక్ రెడ్డి, వందలాది మంది వలస కార్మికులకు చేతనందించిన పోలా సాయిబాబాకు, కరోనా మహమ్మారి ని అరికట్టడంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టి కరోనా బాధితులకు సేవలు అందించిన మరియు అయోధ్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి నిన్న ఉద్యమ గీతాలు రాసి స్వయంగా పాడిన మండికారి బాలాజీకి కాలికి రక్తగాయమై పాదానికి కుట్లు వేసిన జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన రామావత్ రాందాస్ ఎందరో అభాగ్యులకు ప్రతిరోజు అన్నదానం చేస్తున్న తూముగుంట్ల మధుసూదన్లు అవార్డులకు ఎంపికయ్యారు. అంజలి మాత సేవా సమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీత వారి ఆధ్వర్యంలో సీతారామ ఉత్సవాల పురస్కారాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ మాత సేవాసమితి ప్రధాన కార్యదర్శి దాశపత్రి శకుంతల, కోశాధికారి ఓబుల శెట్టి హేమలత ,ఉపాధ్యక్షులు శివ కృష్ణవేణి, భూపతి చంద్రకళ, కార్యదర్శులు సంగీత భాయి, సంధ్య భాయ్, మండికారి బాలాజీ, రంగినేని రవీందర్, ఓరుగంటి శంకర్, లింగం, బీజం ఆంజనేయులు, ఓబులశెట్టి హరికృష్ణ, అశ్విని, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాలు పురష్కరించుకుని గురువారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా స్వామి వారి మహారథోత్సవం నిర్వహించారు. ఆనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జాతర వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. పచ్చని తోరణాలు, పుష్పాలతో అలంకరించిన రథోత్సవం పై స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు మంగళహారతులు నిర్వహించి రథోత్సవాన్ని భక్తుల మధ్య లాగారు. పరిసర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథోత్సవాన్ని తిలికించి దర్శించుకున్నారు. సాయంత్రం పాల ఉట్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజప్ప గౌడ్,పల్లె సురేష్, ఆనంద్ గౌడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాసులు, సిద్ధప్ప మాస్టర్ ,బన్నప్ప, సుదర్శన్, శివరాజప్ప సౌకారి, అంజప్ప, చౌదరి, సుగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో ఎద్దు మృతి

**మాగనూరు మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని గురవులింగంపల్లి గ్రామానికి చెందిన రైతు రంగ మోల సూగప్పకు చెందిన లక్ష రూపాయలు విలువ చేసే ఎద్దు గురువారం కరెంటు షాక్ గురై మృతి చెందినది .స్థానికులు రైతు వివరాల ప్రకారం సూగప్ప పోలం వద్ద ఎద్దు గడ్డి మేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పక్కలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంటు షాక్కు గురై మృతి చెందినట్లు తెలిపారు. ఇట్టి విషయంపై పంచాయతీ కార్యదర్శి ,విటర్నరీ డాక్టర్, సంబంధించిన అధికారులకు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. రైతుకు న్యాయం చేయాలని స్థానిక ప్రజలు వివిధ పార్టీల నాయకులు కోరుతున్నారు.

## ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: యస్.ఐ ఎండి అబ్దుల్ ఖాదర్

**మాగనూరు మేజర్ న్యూస్:** జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని యస్.ఐ ఎండి. అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన అడవి సత్యారం, అమ్మపల్లి గ్రామాలలోపోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐ టి బిపి) కవాతు నిర్వహించడం జరిగింది అని యస్.ఐ తెలిపారు. ఈ సందర్భంగా మాగనూర్ యస్.ఐ ఎండి. అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని యస్.ఐ తెలిపారు. ప్రజలకు ఎన్నికల పట్ల అభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తొలగించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ సాంఘిక సంక్షేమ శాఖ వసతిగృహాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడం సమంజసం కాదని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు గురువారం కలెక్టర్ రవి నాయక్ వినతి పత్రం అందజేశారు. మహబూబ్నగర్ జిల్లా లోని ఆయా వసతి గృహాల్లో గత రెండేళ్లుగా వర్కర్లుగా పనిచేస్తున్నారని వారందరినీ తొలగించడంతో రోడ్డుపాలయ్యారని, వెంటనే విధుల్లోకి తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వివరించారు. విధుల్లోకి తీసుకున్న సమయంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులలో కొంతమంది నుంచి అధికారులు డబ్బులు కూడా తీసుకున్నారని డబ్బులు తీసుకున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కాంగ్రెస్ తోనే ప్రజలకు న్యాయం



**గండీడ్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని,చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం వెన్నచేడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజులనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది అని పేదల అభివృద్ధికి కృషి కృషి చేస్తే సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపిస్తే చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు,పిసిసి మెంబర్ నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి,పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో మహబూబ్నగర్ - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**దేవరకద్ర ( కౌకుంట్ల ) మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి నేడు నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించేందుకు, జిల్లా కేంద్రానికి వస్తున్నారని, ముఖ్యమంత్రికి దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ఘనస్వాగతం పలకాలని దేవరకద్ర స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీ మరియు కార్నర్ మీటింగ్ కు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ ,ఎన్ టి యు సి సేవాదళ్, నాయకులు, బూత్ ఏజెంట్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## బేకరిలో కల్తీ పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** బేకరీలు, హెూటల్స్లో కల్తీ ఆహార పదార్థాలను విక్రయించిన, నాణ్యత ప్రమాణాలు లేని నిత్య అవసర వస్తువులను ప్రజలకు విక్రయించిన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా దుకాణాల లైసెన్స్లను రద్దు చేయనున్నట్లు జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి మనోజ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని బెంగళూర్ అయ్యంగారి బేకరి, హెూటల్స్ను గురువారం ఆకస్మిక తనిఖీ చేసి ఆహార పదార్థాలను పరిశీలించి శాంపిల్స్ను సేకరించారు. సేకరించిన శాంపిల్స్లోనున్ను ల్యాబ్లో పరిశీలనకు పంపించనున్నట్లు తెలిపారు. శాంపిల్స్లో కల్తీ జరిగినట్లుగా గుర్తిస్తే సం బంధిత యజమానిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దుకాణాల లైసెన్స్ను రద్దు చేయించనున్నట్లు పేర్కొన్నారు. హెూటల్స్, బేకరీల్లో విధిగా పరిశుభ్రతను పాటించడంతో పాటు ఆహార వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఆయన వెంట సిబ్బంది వాజీద్ ఉన్నారు.

## ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - అదనపు కలెక్టర్ యం. నగేష్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అకాల వర్షం వస్తే ధాన్యం తడిచిపోకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ యం. నగేష్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పెద్దమందడి మండలంలోని వెల్టూరు గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం వస్తె ధాన్యం తడిచిపోకుండా వెనువెంటనే మిల్లులకు తరలించాలని మిగిలిన వాటిపై టార్పాలిన్ లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసి డబ్బులు సకాలంలో జమ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం వెల్టూర్, చిల్కటొని పల్లి, ముందరి తాండా , గోపాల్ పేట మండలంలోని బుద్ధారం, పోలికేపహాడ్, తాడిపర్థి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. పోలింగ్ రోజున అవసరమైన మౌళిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు.

## అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

### -చల్లా వంశీచంద్ రెడ్డి



**నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లోని నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కుంభం శివకుమార్ రెడ్డి నేతృత్వంలో డిసిసి అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన మరికల్, ధన్వాడ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశ ఏర్పాటు చేశారు . ఈ సంద్భంగా కాంగ్రెస్ పార్టీ పాలమూరు పార్లమెంటు సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**వెల్దండ, మేజర్‌న్యూస్::** రిక్రెషన్ క్లబ్. కల్వకుర్తి వెంకటరమణ హాస్పిటల్. యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని రిక్రెషన్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉచిత వైద్య శిబిరాలలో పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమగు మందులు. వారి ఆరోగ్య పరిరక్షణకు శిబిరాలు పెద్దపీట వేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు ఈ శిబిరంలో 250 మంది వైద్య పరీక్షలు నిర్వహించారు వారికి అవసరమగు మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి.వెంకటరమణ హాస్పిటల్ వైద్యులు శరత్ వీరమల్ల రంజిత్ వీరమల్ల. సి .ఐ .విష్ణువర్ధన్ రెడ్డి.ఎస్సై రవి. మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు.బచ్చు రామకృష్ణ క్లబ్ అధ్యక్షులు వై కృష్ణారెడ్డి.కార్యదర్శి ఉప్పు ఆంజనేయులు. మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి. సంజీవ్ యాదవ్ పర్వత్ రెడ్డి.మోతిలాల్ నాయక్ శిశుపాల్ రెడ్డి. యన్నం శ్రీనివాస్ రెడ్డి .శ్రీనివాస్ యాదవ్ కృష్ణ ముదిరాజ్. ఎర్ర శీను. నారాయణ నాయక్. యశోద ఆసుపత్రి వైద్యులు ధర్మ తేజ. సంతోషిణి. నితిన్. మానస ఉమాదేవి. మార్కెట్ మేనేజర్ అవినాష్ క్యాంప్ ఇంచార్జి శ్రీధర్. నాగరాజు. మార్కెట్ మేనేజర్. అవినాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలుకుదాం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి రేపు నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహబూబ్‌నగర్ ప్రజలకు భరోసాకల్పించేందుకు, జిల్లా కేంద్రానికి వస్తున్నారని, ముఖ్య మంత్రికి జిల్లా ప్రజలు నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలకాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్నారని, ఎన్నో ఏండ్లుగా ఆగిపోయిన, ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎన్నిసార్లు పిలిచిన ఎంతో ఇష్టంగా, ప్రేమతో వస్తూ, అభివృద్ధి కోసం నిధులు కూడా తెస్తున్నారని, గత నాలుగు నెలల్లో నే 5 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థులను గెల్పించాల్సిన అవసరం గురించి ప్రజలకు విడమర్చి చెప్పేందుకు ఆయన నేడు మన జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఆయన చెప్పారు. ఉమ్మడి జిల్లా లోని పార్లమెంటు నియోజకవర్గాలు ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని వారి గెలుపు కోసం కృషి చేస్తున్నారని, అభ్యర్థి ఎవరో అని ఆయన పనిచేయడం లేదని, ముఖ్యమంత్రే పార్లమెంటు అభ్యర్థిగా పనిచేస్తున్నారు అని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా మనం కోరుకున్న అభివృద్ధి సాకారం చేసుకోవడానికి, భగవంతుడు మన ఉమ్మడి మహబూబ్ నగర్ కు లభించిందని ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అందుకే ప్రజల్లో నమ్మకం కల్పించేందుకు ఒక అన్నగా, తమ్ముడిగా, సోదరుడిగా, తండ్రిగా మనకు భరోసా ఇచ్చేందుకు సందేశం ఇవ్వడానికి స్వయంగా ముఖ్యమంత్రి వస్తున్నారని ఆయన తెలిపారు. వివేకంతో, విచక్షణ తో రానున్న ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాలు గెలిపించి రేవంత్ రెడ్డి కి అండగా నిలవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, చేరికలు కమిటీ చైర్మన్ సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, ఆజ్మత్ ఆలి,శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలు

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో మొదటిరోజు రెండు నామినేషన్లు, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి మొదటిరోజు రెండు నామినేషన్లు దాఖల య్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లు రవి, ఒక సెట్టు నామినేషన్ పత్రాన్ని నామినేషన్‌లు వేశారని వివరించారు. జిల్లాలో మొదటి రోజు రెండు నామినేషన్లు, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్, పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లు రవి,ఒక సెట్టు నామినేషన్ పత్రాన్ని నామినేషన్ లు వేశారని వివరించారు.

## ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

### - ఎంపీడీవో వెంకట్ రాములు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాలలో తాగునీటి వసతి, నీడ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు, పారిశుధ్య నివారణపై ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన స్పష్టం చేశారు, గ్రామాల అభివృద్ధి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో హెచ్చరించారు. సమావేశంలో ఎంపీ ఓ దేవేందర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903